# వైభవంగా శ్రీ విష్లమలై లక్ష్మినరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం....

## సాంప్రదాయబద్ధంగా ధ్వజారోహణ కార్యక్రమం..

రాయదుర్గం, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:





ప్రత్యేక అలంకరణలో ఉన్న లక్ష్మినవనరసింహస్వామి, ధ్వజారోహణ నిర్వహిస్తున్న అలయ కమిటి గౌరవాధ్యక్షులు రామూర్తిస్వామి...

మండలంలోని వంల్లావ్రం పంచాయితీ పరిధిలో వెలసిన శ్రీ విష్లమలై లక్ష్మీ నరసింహస్వామి 28వ బ్రహ్మోత్స వాల్లో భాగంగా గురువారం ధ్వజారోహణ కార్యక్రమంతో వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయ కమిటి గౌరవ అధ్యక్షులు శ్రీ రామ్మూర్తిస్వామీజీ ఆధ్వర్యంలో శ్రీ స్వామివారికి ఉదయం క్షేత్ర మూలవిరాట్ పరివార దేవతా సహిత పంచామృతాషేకం, శ్రీ భాగవత వాసుదేవ పుణ్యాహం, రక్షాబంధన్, అంకురార్పణ కలశ స్థాపన ఆరాధన ధోజారోహణ బేరి, తాడన, మహా మంగళహారతి, తీర్థ ప్రసాద వినియోగం గావించారు. ధ్వజారోహణ కార్యక్రమానికి బళ్లారి తాటికొండ కుమార్ స్వామి కుటుంబ సభ్యులతో పూజా కార్యక్రమాలు, నిత్యారాధాన, విశ్వక్సేన, వాస్తు హోమాలు, నిత్య బలిహరణ, సాయం సేవారాధన నిర్వహించారు. శ్రీ వారినిచ్చాయ తాంబూల స్వీకారం అనంతరం మహా మంగళహారతి తీర్థ ప్రసాద గావించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నేడు శుక్రవారం శ్రీవారి కళ్యాణోత్సవం, ఉచిత సామూహిక వివాహాలు, శనివారం స్వామివారి బ్రహ్మరథోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటి సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి అధ్యక్షులు బిటి.తిప్పేస్వామి, ఉపాధ్యక్షులు ధర్మన్న, కోశాధికారి జిఎన్.నరసింహులు, ఉప కోశాధికారి ఎస్ఆర్ఎస్ సత్యనారాయణ, కార్యదర్శి గురు రాఘవేంద్ర ప్రసాద్, అకౌంటెంట్ వెంకటేశులు, సభ్యులు గురునాథ్‌రెడ్డి, కమలాక్షుడు, రామిరెడ్డి, వెంకటరెడ్డి, బాలయ్య, కరెంటు నరసింహులు, తిమ్మారెడ్డి, తిప్పారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారుధులే వాలంటీర్లు...

## ప్రభుత్వ పథకాలను వివక్షత లేకుండా ప్రతి పేదవాడికి చేరవేసే బాధ్యత తీసుకున్న యువ సైనమే వాలంటిర్ వ్యవస్థ...మెట్టు

రాయదుర్గం, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:



సమావేశంలో మాట్లాడుతున్న ఏపిఐఐసి మాజీ ఛైర్మెన్ మెట్టు గోవిందరెడ్డి



వాలంటీర్లను సన్మానిస్తున్న ఏపిఐఐసి మాజీ ఛైర్మెన్, మున్సిపల్ ఛైర్‌పర్సన్

రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న నవరత్నాల పథకాలు, పరిపాలన సంస్కరణలను వివక్షత లేకుండా ప్రతి పేదవాడికి చేరవేసే బాధ్యత తీసుకున్న యువ సైన్యమే వాలంటీర్ వ్యవస్థ అని ఏపిఐఐసి మాజీ ఛైర్మెన్, వైకాపా నియోజకవర్గం సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని 2,7సచివాలయం(పాతమీసేవ) వద్ద వాలంటీర్లకు వందనం కార్యక్రమాన్ని మున్సిపల్ ఛైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప అధ్యక్షతన చేపట్టారు. వరుసగా నాలుగో ఏడాది ఉత్తమ సేవలందించిన వాలంటీర్లకు అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెట్టు గోవిందరెడ్డి హాజరైయారు. రాయదుర్గం మున్సిపాలిటి పరిధిలో వాలంటీర్లకు నిర్వహించిన సేవామిత్ర, సేవారత్న, సేవా వజ్ర పురస్కారాలను ఆయన చేతుల మీదుగా అవార్డులు అందించి ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వాలంటీర్లు వారధులుగా పని చేస్తున్నారని తెలిపారు. ప్రతిఒక్క వాలంటీర్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వారి క్లస్టర్ పరిధిలో ఉన్న ప్రజలకు వివరించి జగనన్నకు మద్దతు తెలపాలని కోరారు. రాబోయే రోజుల్లో వాలంటీర్లు భావి లీడర్లు కాబోతున్నారన్నారు. మనం అందించిన సంక్షేమ పథకాలను చేసిన లబ్ది ప్రజలకు వివరించి చైతన్య వంతులని చేసే బాధ్యత వాలంటీర్లపై ఉందన్నారు. ప్రభుత్వం అప్పగించిన బాధ్యతలను తూచా తప్పకనిర్వహించి, ప్రజల్లో చైతన్యంతీసుకురావడమే ముఖ్యమన్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరించిన వాలంటీర్లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు విభాగ ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రారెడ్డి, మున్సిపల్ ఛైర్మెన్ పొరాళ్ల శిల్ప, వైస్ ఛైర్మెన్లు వలీబాషా, శ్రీనివాస్‌యాదవ్, వార్డు కౌన్సిలర్లు లావణ్య, శారద, శ్రీనివాస్‌రెడ్డి, శివప్ప, రఘు తదితర వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేజీబీవిలో 10వ తరగతి విధ్యార్థులు సరస్వతిపూజ

బ్రహ్మసముద్రం పిబ్రవరి 22 ప్రభాతవార్త,



సరస్వతీపూజ చేస్తున్న విధ్యార్థులు

మండల కేంద్రం లోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో యస్ఓ మహాలక్ష్మి చదువులతల్లి సరస్వతికి 10వ తరగతి విధ్యార్థులో పూజాకార్యక్రమం నిర్వహించారు. విధ్యార్థులు 10వ తరగతిలో మంచి ఫలితాలు సాదించి పాఠశాల పేరునిలబెటాటలని యస్ఓ విధ్యార్థులకు సూచించారు.విద్యార్థులు ప్రత్యేక అలంకరణతో సరస్వతిపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఆర్థిక మరియు సాంకేతిక అక్షరాస్యత సదస్సు...

డి.హీరేహాళ్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:

మండలంలోని ఎం.హనుమాపురం గ్రామంలో మురడి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ పుల్లయ్య ఆధ్వర్యంలో ఆర్థిక మరియు అక్షరాస్యత సదస్సు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మేనేజర్ పుల్లయ్య మాట్లాడుతూ సామాజిక భద్రత పథకాలు గురించి అవగాహన కల్పించారు. ప్రధాన మంత్రి జీవనజ్యోతి భీమా యోజన మరియు ప్రధాన మంత్రి సురక్ష భీమాయోజన, అటల్ పెన్షన్ యోజన, డిజిటల్ లావాదేవిలు గురించి సంఘం సభ్యురాలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మురడి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ పుల్లయ్య, వెలుగు సిసిఅనూష, గ్రామసంఘం లీడర్లు,సభ్యురాలు, యానిమేటర్లు పాల్గొన్నారు.



అక్షరాస్యత సదస్సులో మాట్లాడుతున్న అధికారులు

# నేడే మలయరూరులో అంజన్న జాతర వేడుకలు

కుందుర్పి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



స్వామివారి మూల విరాట్

మండల పరిధిలోని మల్లనూరు గ్రామంలో వెలిసిన అంజన్న స్వామి జాతర వేడుకలు ఈ నెల 23 నుంచి 25 వరకు నిర్వహిస్తున్నట్లు మలయనూరు గ్రామ నిర్వహకులు పేర్కొన్నారు. ఈ క్రమంలోనే గురువారం గ్రామ సర్పంచు గోవిందమ్మ, ఓబన్న, ఉపసర్పంచు, లక్ష్మీపతి, ఎం.మాజీ సర్పంచు, ఎస్‌కె సుదర్శన్‌రెడ్డి, ఎంపిటిసి, కెంచమ్మ, భయన్నలు అంజన్న జాతర రథోత్సవ ఆహ్వాన పత్రికలను ఆలయంలో విడుదల చేశారు. వారు త ఎలిపిన జాతర వివరాలు ఇలా 23న సాయంత్రం గంగపూజ, గణపతి పూజ, నస్తివాసం, రక్షబంధం, కలిశ స్థాపన, యాలశాల ప్రవేశం, ధ్వజారోహణం, 24న శ్రీవారికి అభిషేకం, ఆకుపూజ, రథాంగ హోమం, పూర్ణాహుతి, బలిహరణం, ఉదయం 10 గంటలకు మహిళలచే జ్యోతుల ప్రదర్శన, మధ్యాహ్నం ఒఒంటిగంటకు అంజనన బ్రహ్మరథోత్సవం, మూడు గంటలకు దూళ్లోచ్చావం, 25న శ్రీవారికి అభిషేకం, వసంతోత్సవం, సాయంత్రం నాలుగు గంటలకు ఉట్ల పరుష తదితర కార్యక్రమాలతో జాతర ముగుస్తుంది. ఈ జాతరను తిలకించడానికి యావన్మంది భక్తాదులు పాల్గొని భగవత్ కృపకు పాత్రలు కావాలని గ్రామ పెద్దలు, అర్చకులు, లక్ష్మికాంత భక్తాదులను కోరారు.

# రాష్ట్ర,జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థులకు జ్ఞాపికలు అందజేత

కంబదూరు,పిబ్రవరి 22,ప్రభాతవార్త:



విద్యార్థులకు జ్ఞాపికలు అందజేస్తున్న దృశ్యం

మండల పరిధిలోని నూతిమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నంచి గతంలో రాష్ట్ర,జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఎంపికై ప్రత్యేక ప్రతిభ కనపరిచిన విద్యార్థిని, విద్యార్థులకు గురువారం పాఠశాల పీడీలు ఓబులేసు,సంజీవరాయుడు చేతుల మీదుగా జ్ఞాపికలను,ప్రశంస పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర,జాతీయ స్థాయికి ఎంపికైన వారికి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఆది మల్లయ్యస్వామిని దర్శించుకున్న మాజీ మంత్రి కాలవ

రాయదుర్గం రూరల్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:



స్వామివారిని దర్శించుకొని కార్యకర్తలతో ఫోటో దిగుతున్న మాజీ మంత్రి కాలవ

మండల పరిధిలోని ఆయతపల్లి గ్రామంలో ఆదిమల్లయ్య స్వామి దేవస్థానంలో గురువారం మాజీ మంత్రి, టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయతపల్లి గ్రామ తెదేపా నాయకుల ఆహ్వానం మేరకు ఆయన ఆ గ్రామానికి చేరుకొని స్వామివారికి పూజలు నిర్వహించారన్నారు. అనంతరం గ్రామంలోని తెలుగుదేశం పార్టీ నాయకులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనం ట్రాక్టర్ ఢీ ఒకరు మృతి...

కణేకల్లు, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:



మృతి చెందిన తిప్పేస్వామి...

కణేకల్లు మండలం రామనగర్ నందు ద్విచక్ర వాహనం ట్రాక్టర్ ఢీ కొట్టడంతో తిప్పేస్వామి(38) మృతి చెందిన సంఘటన గురువారం కణేకల్లు నందు చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు రాయదుర్గం మండలంలోని వీరాపురంకి చెందిన తిప్పేస్వామి మరియు ఆంజి అనే ఇద్దరు బుల్లెట్ మీద కణేకల్లు నుండి తిరిగి వీరాపురం పోతుండగా రామనగర్ నందు క్రాస్‌సింగ్ నుండి కణేకల్లుకు వస్తున్న ట్రాక్టర్‌ను ఢీ కొనడంతో తిప్పేస్వామి మృతి చెందాడు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభిస్తున్నామని పోలీసులు తెలిపారు.

# వరసగా నాలుగో ఏడాది... వాలంటీర్లకు వందనం..

గుమ్మఘట్ట, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:



సమావేశంలో మాట్లాడుతున్న ఏపిఐఐసి మాజీ ఛైర్మెన్ మెట్టు...



వాలంటీర్లకు పురస్కారాలు అందిస్తున్న మెట్టు...

ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధులుగా పనిచేస్తున్న వాలంటీర్లకు వరుసగా నాలుగో ఏడాది కూడా వాలంటీర్లకు వందనం అంటూ సత్కరించడం ఎంతో అభినందనీయమని ఏపిఐఐసి మాజీ ఛైర్మెన్, వైకాపా నియోజకవర్గం సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గుమ్మఘట్ట మండల వాలంటీర్లకు నిర్వహించిన సేవా మిత్ర, సేవా రత్న, సేవా వజ్రపురస్కారాలు ప్రధానోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వాలంటీర్లు వారధులుగా పని చేస్తున్నారని ఆయన తెలిపారు. ప్రతి ఒక్క వాలంటీర్ జగనన్న అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వారి క్లస్టర్ పరిధిలో ఉన్న ప్రజలకు వివరించి జగనన్నకు మద్దతు తెలపాలని కోరారు. నవరత్నాల పథకాలు, పరిపాలన సంస్కరణలను వివక్ష లేకుండా ప్రతి పేదవాడికి చేరవేసే బాధ్యత తీసుకున్న యువ సైన్యమే వాలంటీర్ వ్యవస్థ అని, రాబోయే రోజుల్లో వాలంటీర్లు భావి లీడర్లు కాబోతున్నారన్నారు. మనం అందించిన సంక్షేమ పథకాలను చేసిన లబ్ది ప్రజలకి వివరించి చైతన్య వంతులని చేసే బాధ్యత మీపై ఉందని తెలిపారు. అనంతరం వాలంటీర్లను ఘనంగా సన్మానించి పురస్కారాలను మెట్టు చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రరెడ్డి, జిల్లా గ్రీవెన్స్ అధ్యక్షులు మండల కన్వీనర్ గౌని లక్ష్మీకాంతరెడ్డి, జడ్పిటిసి మహేష్, ఎంపిపి భావాని, వైస్ ఎంపిపి రామకృష్ణ, ఎంపిడిఓ గౌరీదేవి, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# కట్టుదిట్టంగా రథోత్సవం ఏర్పాట్లు

## - గజవాహనంపై విహరించిన శ్రీవారు

హిందూపురం, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



గజవాహనంపై శ్రీవారు

ఈ నెల 24వతేదీన హిందూపురంలో శ్రీపేటా వేంకటరమణస్వామి బ్రహ్మ రథోత్సవం వున్న క్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ భగీరథ నవీన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో సిఐ శ్రీనివాసులు, నిర్వాహకులు వైటిపి శ్రీనివాసులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. కట్ట కింద శ్రీరామ మందిరంలో రథం లాగే సన్నిధిలు, ఆయకాల్లు కూడా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ భారీ సంఖ్యలో భక్తులు తరలివస్తారు కనుక రథం లాగే సమయంలో ఎలాంటి



సమావేశంలో మాట్లాడుతున్న సిఐ, చిత్రంలో నవీన్, తదితరులు

పొరపాట్లు జరగకుండా సమర్థవంతమైన ముందు జాగ్రత్తలు పాటించి అప్రమత్తంగా వుండాలని నిర్ణయించారు.

**గజవాహనంపై శ్రీవారు :** బ్రహ్మోత్సవ వేడుకల్లో భాగంగా గురువారం సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవారు గజవాహనంపై పురవీధుల్లో విహరించారు.

# అర్బన్ హెల్త్ సెంటర్ ప్రారంభం

హిందూపురం టౌన్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



హెల్త్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న దీపిక

హిందూపురం పట్టణంలోని వరాంగ్ర దేయునగర్‌లో గురువారం హిందూపురం వైసిపి సమన్వయకర్త దీపిక అర్బన్ హెల్త్ సెంటర్‌ను ప్రారంభించారు. జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా రాష్ట్రంలో పేదలకు నాణ్యమైన వైద్యం అందించడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ శ్రీకాంత్‌రెడ్డి, మున్సిపల్‌ఛైర్‌పర్సన్ ఇంద్రజ, వైస్‌ఛైర్మన్ జబీవుల్లా, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వాలంటీర్ల సేవలు అభినందనీయం

హిందూపురం టౌన్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



వాలంటీర్లను సత్కరిస్తున్న దీపిక

గ్రామ వార్డు సచివా లయం వాలంటీర్ల సేవలు అభినందనీయ మని హిందూ పురం వైసిపి నియోజకవర్గం సమన్వయకర్త దీపిక అన్నారు. గురువారం హిందూపురం రూరల్ మండలాలకు సంబంధించి వెలుగు కార్యాలయంలో వాలంటీర్లకు వందనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్య క్రమంలో దీపిక పాల్గొని వాలంటీర్లను సత్కరించి అవార్డులు అందచేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం వాలంటీర్ల వ్యవస్థ ద్వారా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సాకారం చేశారన్నారు. వాలంటీర్లు ప్రభుత్వానికి ప్రజలకు వారధిలా పనిచేస్తున్నారన్నారని వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర సహాయక కార్యదర్శి కొటిపి హనుమంతరెడ్డి, వైసిపి మండల కన్వీనర్ రాము, వైసిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ విద్యా విధానం వద్దు

హిందూపురం టౌన్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



మాట్లాడుతున్న చంద్రశేఖర్‌రెడ్డి

వేద విద్యార్థులకు విద్యను దూరం చేసే జాతీయ విద్యా విధానం వద్దని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ విద్యలో విప్లవాత్మక మార్పులు తెచ్చానని సిఎం జగన్ సొంత డబ్బా కొట్టుకుంటున్నారని విమర్శించారు. బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన జాతీయ విద్యా విధానాన్ని రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేయగా ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ విద్యార్థులు విద్యకు దూరమవుతారని ఇప్పటికే 2635 పాఠశాలలు మూతపడ్డాయని ఆయన తెలిపారు.

# ఇళ్ల పట్టాలు ఇవ్వకపోతే ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తాం

లేపాక్షి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త




తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

మండలంలో ఇళ్లు లేని నిరుపే దలకు ఇళ్ల పట్టా లను మంజూరు చేయకపోతే ప్రభుత్వ స్థలా లను ఆక్రమించి ఇళ్ల పట్టాలను పంపిణీ చేస్తామని సిపిఐ మం డల కార్యదర్శి శివప్ప పేర్కొ న్నారు. గురువారం ఇళ్లు లేని నిరుపేదలతో కలిసి లేపాక్షి నుండి మండల రెవెన్యూ కార్యాలయం వరకు సిపిఐ కార్యదర్శి శివప్ప ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహిం చారు. అనంతరం తహశీల్దార్ బాలనరసింహులుకు వినతిపత్రాన్ని అందచే శారు. ఈ సందర్భంగా శివప్ప మాట్లాడుతూ గత తహశీల్దార్ బాబుకు పలుమార్లు వినతిపత్రాలు అందించినా ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. మండల వ్యాప్తంగా వందలాది ఎకరాల ప్రభుత్వ భూముల ను భూస్వాములు కొనుగోలు చేసి అమ్మకాలు జరుపుతున్న అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. అధికార పార్టీ నాయకుల అండదండ లతో అధికారులు పలు భూములను పలువురికి మంజూరు చేయడం జరిగిందన్నారు. ఇప్పటికైనా ఇళ్లు లేని నిరుపేదలకు ప్రభుత్వ భూముల్లో పట్టాలను ఇవ్వకపోతే అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూముల్లో ఇళ్ల పట్టాలను తామే వేయిస్తామని శివప్ప హెచ్చరించారు. ఇందుకు స్పందించిన తహశీల్దార్ మాట్లాడుతూ ఇళ్లు లేని నిరుపేదలకు తన పరిధిలో సహాయం చేస్తానని వారికి హామి ఇచ్చారు. ఈ కార్య క్రమంలో నారాయణరెడ్డి, కార్యదర్శి గౌతమ్‌కుమార్, రైతు సంఘం నాయకులు గంగన్న, పలువురు ఇళ్లు లేని నిరుపేదలు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను దీవించిన బండి క్రిష్టప్ప

డి.హీరేహాళ్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:



నూతన వధూవరులతో బండి క్రిష్టప్ప....

మీ పవిత్ర బంధం సుఖ సంతోషాలతో హాయిగా సాగిపోవాలని రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప నూతన దంపతులను దీవించారు. గురువారం ఆయన సేవా సమితి పైతోట ముత్తయ్య, మిత్రులు, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ బండి జయరాముడు, మురడి ఆనంద్‌రెడ్డి తదితరులతో కలిసి ఈ వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. బళ్లారి నగరంలోని గ్రాండ్ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన రాయదుర్గం పట్టణం కెకెటి సత్యనారాయణ, సుజాత దంపతుల ఆహ్వానం మేరకు పెళ్లి వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను రాఘవేంద్ర ప్రసాద్, వాసంతి వర్మలను ఆశీర్వదించారు. ఈ నేపథ్యంలో ఆయన నూతన దంపతులతో మాట్లాడుతూ మీ దాంపత్య జీవితంలో చివరిదాక ఎలాంటి కలహాలు, చోటు చేసుకోకుండా అన్యోన్యంగా సాగాలని నూతన దంపతులకు సూచించారు. మీ దాంపత్య జీవితం మీ ముందు తరాల వారికి ఆదర్శం కావాలని నూతన దంపతులను దీవించారు.

# సిసిరోడ్డు తో తొలగిన ఇబ్బందులు...

డి.హీరేహాళ్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:



సిసిరోడ్డును ప్రారంభిస్తున్న మండల వైకాపా బీసీసెల్ అధ్యక్షుడు

సిసి రోడ్ల నిర్మాణంతో పలు కాలనీలో ప్రజలకు ఇబ్బందులు తొలిగాయని మండల వైకాపా బీసీసెల్ అధ్యక్షుడు చంద్రశేఖర్ అభిప్రాయం వ్యక్తం చేశారు. గురువారం డి.హీరేహాళ్ మండలంలోని పులకుర్తి గ్రామంలో పలు కాలనీలో రహదారులపై మురుగునీరు పారుతుండడంతో ప్రజలు ఇబ్బందులు తొలగించేందుకు ఆయా కాలనీల వైకాపా నాయకులతో కలిసి ఆయన సిసి రోడ్ల నిర్మాణం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలో నీరు పలు రహదారులపై మురుగు నీరుపారుతుండడంతో ఇబ్బందులు పడుతుండేవారని, సిసి రోడ్లతో వారు ఇబ్బందులు తొలిగాయని ఆయన తెలిపారు. కాలనీ వాసుల ఇబ్బందులు తొలగించేందుకు గ్రామంలో పలు కాలనీలో రూ.10లక్షల నిధులతో సీసీరోడ్ల నిర్మాణం పనులు జరగడం తమకు ఆనందంగా ఉందని ఆయన అన్నారు. వైసీపీ పాలనలో రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో ప్రగతి విప్లవం కొనసాగుతోందని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్ నాయకత్వంలో గ్రామాలకు మహర్దశ సంతరించుకుందని గత పాలకుల చేతుల్లో నిరాదరణకు, నిర్లక్ష్యానికి గురైన అనేక గ్రామాలు వైసీపీ పాలనలో అభివృద్ధి పైన నడుస్తున్నాయని ఆయన అన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో మన రాష్ట్రం దేశానికి దిక్సూచిగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ సర్పంచ్ లక్ష్మణ, రామూర్తిరెడ్డి, సున్నం జంభన్న, జయరామ్, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# కర్ణాటక మద్యం స్వాధీనం - ఇద్దరు అరెస్ట్

లేపాక్షి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



స్వాధీనం చేసుకున్న మద్యాన్ని చూపుతున్న దృశ్యం

మండలంలోని కర్ణాటక సరిహద్దులో అక్రమంగా లేపాక్షి ప్రాంతానికి తరలిస్తున్న అక్రమ మద్యాన్ని దాడులు నిర్వహించి ఇద్దరిని అరెస్ట్ చేసి 192 మద్యం ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ గోపి తెలిపారు. బుధవారం రాత్రి కంచి సముద్రం సమీపంలో నిర్వహించిన దాడుల్లో సోమందేపల్లి మండలం తుంగోడు గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసి 192 కర్ణాటక మద్యం ప్యాకెట్లతో పాటు మోటర్‌సైకిళ్లు స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదుచేసి కోర్టుకుహాజరుపరిచినట్లు ఎస్ఐతెలిపారు. అదేవిధంగా గురువారం కర్ణాటక సరిహద్దులో పోలీసులు దాడులు నిర్వహించగా చలివెందుల గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తుల నుండి 36 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. బసవన్నపల్లి గ్రామానికి చెందిన మరో వ్యక్తి నుండి 7 బీరు బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఈసందర్భంగా ఎస్ఐ గోపి మాట్లాడుతూ మండలంలో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన సూచించారు.

# శ్రీనివాస విద్యానికేతన్ హైస్కూలులో సైన్స్ ఫెయిర్

**బెలుగుప్ప, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :** మండలకేంద్రంలో శ్రీనివాస విద్యానికేతన్ హైస్కూల్‌లో గురువారం ఘనంగా సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముక్య అతిథులుగా డాక్టర్ కార్తిక్‌రెడ్డి, ఎస్సై శివలు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. 1 నుంచి 9వ తరగతి వరకు వారు చేసిన ప్రయోగాలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులు విచ్చేసి వారి ప్రయోగాలను తిలకించి సంతోషించారు. ఆధునిక విద్యా బోధనలో అనేక మార్పులు వచ్చాయని, పట్టణం కంటే దృశ్య మాద్యం ఎంతో ప్రయోజనకరమైనదని అందరికీ తెలియజేశారు. విద్యార్థులకు ఆయా అంశాల మీద విజ్ఞానం పెంపొందిస్తుంది. విద్యార్థులకు ఆయా అంశాల నమూనాలపై విజ్ఞానం పెరుగుతుంది. గ్రహణ శక్తిని పెంపొందించే పాఠ్యపుస్తకాల మీద సిలబస్ మీద ఆసక్తి కలిగించడానికి ఈ విజ్ఞాన ప్రదర్శనను ఏర్పాటు చేశామని తెలిపారు. ఎస్సై శివ, కార్తిక్‌రెడ్డి, విద్యార్థిని విద్యార్తులు తయారు చేసిన నమూనాలను చూసి ఎంతో కార్పోరేట్ సంస్థల స్థాయిలో ఉన్నాయని తెలిపారు. విద్యార్థులకు మంచి ప్రేరణ కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



విద్యార్థులు చేసిన నమూనాలను తిలకిస్తున్న ఎస్సై శివ

03ATP22_03ATP22.qxd 22-02-2024 PM 11:23 Page 1



## ఏబిఎన్ ఆంధ్రజ్యోతి ఫోటో గ్రాఫర్ కృష్ణపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

### - టిడిపి డాక్టర్ సెల్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ పి.ఎం.లక్ష్మి ప్రసాద్

అనంతపురం అర్బన్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

రాప్తాడు నియోజకవర్గంలో గత ఆదివారం నిర్వహించిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సిద్ధం బహిరంగ సభలో మీడియా కవరేజ్‌కి వెళ్లిన ఏబిఎన్ ఆంధ్రజ్యోతి ఫోటో గ్రాఫర్ కృష్ణపై వైసీపీ అల్లరి మూకలు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని టిడిపి డాక్టర్ సెల్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ పి.ఎం.లక్ష్మి ప్రసాద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ.. వైసీపీ అరాచక ప్రభుత్వంలో పత్రిక స్వేచ్ఛను హరిస్తున్నార న్నారు. ప్రజాస్వామ్యంలో మీడియా, జర్నలిస్టులపై దాడులు చేయడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. జర్నలిస్టులపై దాడులను ప్రజాస్వా మ్యవాదులందరూ ఖండించాలన్నారు. సిద్ధం బహిరంగ సభలో పోలీసులు ఉండి కూడా వైసీపీ అల్లరి మూకలు దాడి చేయడం ప్రభుత్వ అసమర్థతకు కారణం అన్నారు. జర్నలిస్టు లపై దాడి చేసిన వారిపై కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. దాడికి గురైన ఫోటో గ్రాఫర్ కృష్ణ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. భవిష్యత్తులో ఇలాం టి సంఘటనలు పునరావృతం అయితే ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకుంటుందన్నారు. ఇప్పటికైనా జర్నలిస్టులకు భద్రత కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.



డాక్టర్ పి.ఎం.లక్ష్మి ప్రసాద్

## ఘనంగా ఉయ్యాల వాడ నరసింహారెడ్డి 177వ వర్ధంతి వేడుకలు

అనంతపురం, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త బ్యూరో

ప్రప్రథమ స్వాతంత్ర్య సమరయోధుడు రేనాటి సింహం ఉయ్యాల వాడ నరసింహారెడ్డి 177వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మొదటి సారిగా బ్రిటీష్ వారిని ఎదిరించి ప్రాణాలను ఘనంగా పెట్టి మన రెడ్డి బిడ్డ వీరుడు రేనాటి సింహం ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జన సంఘ్ అనంతపురం జిల్లా కార్యాలయంలో ఘనంగా నివాలులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కసిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షులు కసిరెడ్డి, సూర్యనారాయణరెడ్డి ఆర్గనైజర్ సెక్రెటరీ రొద్దం సురేష్‌రెడ్డి, ఈసి మెంబర్స్ దుబ్బ కిషోర్‌రెడ్డి, తోపుదుర్తి రామకృష్ణారెడ్డి, యనమల సత్యనారాయ ణరెడ్డి, నాగిరెడ్డిపల్లి శివశంకర్‌రె డ్డి, ఆప్తి కల్ శివారెడ్డి, రెడ్డి సంఘం నా యకులు, గోవిందరెడ్డి, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ రిటైర్డ్ తిరుమలరెడ్డి ఎమ్మార్వో రిటైర్డ్ కొండూ రు దేవేందర్‌రెడ్డి కిరణ్‌కుమార్‌రెడ్డి, రియల్ ఎస్టేట్ రేనాటి నాగేశ్వర్‌రెడ్డి కేశవరెడ్డి, రిటైర్డ్ ఎంప్లాయ్ పుల్లారెడ్డి, కేశవరెడ్డి, డియల్ ఎస్టే కల్లూరు నాగరత్నంరెడ్డి, రాచమల్లు పద్మావతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఉయ్యాల వాడ నరసింహారెడ్డి వర్ధంతిని నిర్వహిస్తున్న దృశ్యం

## వైఎస్సార్‌సిపి క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు క్రిస్టియన్,మైనార్టీల సంక్షేమానికి కృషి చేయాలి

### - జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నెహెమ్యా రెడ్డివారి నాగరాజు

అనంతపురం రూరల్,ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:

అనంత జిల్లా నూతన వైఎస్సార్‌సిపి క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులుగా అనంత జిల్లా గుత్తికి చెందిన సీనియర్ పాస్టర్ వై.పి.బాబు జిల్లాలోని క్రిస్టియన్,మైనార్టీల సంక్షేమానికి కృషి చేయాలని జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నెహెమ్యా రెడ్డివారి నాగరాజు,పాస్టర్స్ బిషప్ వాసు అనిల్ కాంత్,జాకబ్,అబ్రహం,సోలోమోన్‌లు కోరారు.గురువారం క్రిస్టియన్,మైనార్టీ సెల్ అధ్యక్షులుగా ఎం పికైనా వై.పి.బాబును వారు మర్యాపుర్వకంగా కలసి ఆయనకు పుష్పగుచ్ఛాం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు అనంత జిల్లా క్రిస్టియన్,మైనార్టీ సెల్ అధ్యక్షులుగా వై.పి.బాబును స్టేట్ క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎం.జాన్సన్ ప్రతిపాధించడంతో ఆయన ప్రతిపాధన మేరకు పార్టీ అధ్యక్షులు సిఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఎంపిక చాలా సంతోషమన్నారు. నూతన అధ్యక్షులు జిల్లాలోని క్రిస్టియన్,మైనార్టీల సమస్యలను ఎప్పటికీ అప్పుడు స్టేట్ కమిటీ,సిఎం జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకపోయి వారి సంక్షేమంతో పాటు పార్టీ అభివృద్ధి కృషి చేయాలని నూతన అధ్యక్షుని కోరారు. ఈ సందర్భంగా వై.పి.బాబు మాట్లాడుతూ నేను వైఎ స్సార్ వైఎస్ జగన్‌మో హన్‌రెడ్డి పార్టీ ఏర్పాటు చేసినప్పటీ నుంచి పార్టీ అభివృద్ధి కోసం నేను శక్తివంచన లేకుండా పని చేసిన సేవాలను స్టేట్ అధ్యక్షులు,పార్టీ అధిష్టనం గురించి నామీద నమ్మకంతో నన్ను అనంత జిల్లా వైఎస్సార్‌సిపి క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్ష లుగా ఎంపిక చేయడం జరిగిందని వారి నమ్మ కాన్ని వమ్ము చేయకుండా అనంత జిల్లాలోని క్రిస్టియన్, మైనార్టీల సమస్యలను పార్టీ దృష్టికి తీసుక పోయి అనంత జిల్లాలోని క్రిస్టి యన్,మైనార్టీల, దైవసేవా కుల ను,ప్రజలను కలుపుకుని పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేయడం జరుగుతుందన్నారు.



వై.పి.బాబుకు పుష్పగుచ్ఛాం అందజేస్తున్న దృశ్యం.

## అనంత జిల్లా వైఎస్సార్‌సిపి క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులుగా వై.పి.బాబు

అనంతపురం రూరల్,ఫిబ్రవరి22ప్రభాతవార్త:

అనంత జిల్లా వైఎస్సార్‌సిపి క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులుగా అనంత జిల్లా గుత్తికి చెందిన సీనియర్ పాస్టర్‌ను స్టేట్ క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎం.జాన్సన్ ప్రతిపాధించడంతో ఆయన ప్రతిపాధన మేరకు పార్టీ అధ్యక్షులు సిఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా స్టేట్ అధ్యక్షులు ఎం.జాన్సన్ మాట్లాడుతూ జిల్లాలోని క్రిస్టియన్,మైనార్టీల సమస్యలను ఎప్పటికీ అప్పుడు స్టేట్ కమిటీ దృష్టికి తీసుకవచ్చి వారి సంక్షేమంతో పాటు పార్టీ అభివృద్ధి కృషి చేయాలని నూతన అధ్యక్షునికి తెలియజేశారు.ఈ సందర్భంగా వై.పి.బాబు మాట్లాడుతూ నేను వైఎస్సా ఆర్ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పార్టీ ఏర్పాటు చేసినప్పటీ నుంచి పార్టీ అభివృద్ధి కోసం నేను శక్తివంచన లేకుండా పని చేసిన సేవాలను స్టేట్ అధ్యక్షులు,పార్టీ అధిష్టనం గురించి నామీద నమ్మకంతో నన్ను అనంత జిల్లా వైఎస్సార్‌సిపి క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులుగా ఎంపిక చేయడం జరిగిం దని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా అనంత జిల్లాలోని క్రిస్టియన్, మైనార్టీల సమస్యలను పార్టీ దృష్టికి తీసుకపోయి అనంత జిల్లాలోని క్రిస్టియ న్,మైనార్టీల, దైవసేవాకులను,ప్రజలను కలుపు కుని పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. నా ఎంపికకు సహకరించిన సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి స్టేట్ అధ్యక్షులు ఎం.జాన్స న్‌కు,జిల్లా ప్రజాప్రతినిధుల కు,జిల్లా లోని పాస్టర్లకు,ప్రజలకు అందరికి కృతజ్ఞతాలు తెలియజేయడం జరుగు తుందని వై.పి.బాబు తెలిపారు.



వై.పి.బాబు

## ఉయ్యాల వాడ నరసింహారెడ్డి చరిత్ర పాఠ్యపుస్తకాలలో ముద్రించాలి - నరేష్‌కుమార్‌రెడ్డి

అనంతపురం, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త బ్యూరో

ఆంధ్రప్రదేశ్‌రెడ్డి సంఘం ఆధ్వర్యంలో అనంతపురం నగరంలో ప్రథమ స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా నూతన అధ్యక్షులు పాటిల్ రామకృష్ణారెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షుడు గంగుల కుంట నరేష్‌కుమార్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ.. దేశం కోసం ప్రాణాలు అర్పించిన గొప్ప ధీరుడు ఉయ్యాల వాడ నరసిం హారెడ్డి. ఆయన చరిత్ర ప్రతి విద్యార్థికి తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. విగ్రహ ఏర్పాటుకు సహకారం అందించిన అందరికీ ఉ య్యాల వాడ జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గట్టిరెడ్డి బయపరెడ్డి, ఫైర్ కృష్ణారెడ్డి, అల మధుసూధన్‌రెడ్డి, నగర అధ్యక్షులు దయ్యాం హనుమంతరెడ్డి, బియస్‌యన్‌ఎల్ రాజశేఖర్‌రెడ్డి, యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి గంగుల కుంట కేశవరెడ్డి, విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు ఆర్.నితిన్‌రెడ్డి, నాయకులు గుగ్గిళ్ల రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఉయ్యాల వాడ నరసింహారెడ్డి విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

## ఏబిఎన్ ఆంధ్రజ్యోతి ఫోటో గ్రాఫర్‌పై దాడి సిగ్గు చేటు

### - జిల్లా టిడిపి ధికార ప్రతినిధి సరిపూటి రమణ

అనంతపురం అర్బన్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి రాప్తాడు సిద్ధం బహిరంగ సభకు మీడియా కవరేజ్ కోసం వెళ్లిన ఏబిఎన్ ఆంధ్రజ్యోతి ఫోటో గ్రాఫర్ కృష్ణపై వైసీపీ మూకలు దాడి చేయడం ప్రభుత్వానికి సిగ్గు చేటని జిల్లా టిడిపి అధికార ప్రతినిధి సరిపూటి రమణ పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పత్రికలకు స్వేచ్ఛ లేకుండా పోయిందని జర్నలి స్టులకు భద్రత లేకపోవడం ప్రభుత్వ చేతకాని తనానికి నిదర్శనం అన్నారు. గురువారం రమణ మాట్లాడుతూ.. ప్రభుత్వ వైఫ ల్యాలను ప్రశ్నిస్తే మీడియా ను అనగ తొక్కడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. ప్రభుత్వ అండతోనే జర్నలిస్టులపై దాడులు జరుగుతున్నాయని ఆరోపించారు. ఇప్ప టికైనా దాడ ఇచేసిన గూండాలను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి టిడిపి అండగా ఉంటుందన్నారు.



సరిపూటి రమణ

## ఫిబ్రవరి 28న ఛలో ఢిల్లీ జయప్రదం చేయండి

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

అనంతపురం జిల్లాలోని ఎఐఎస్‌ఎ, ఎన్‌ఎస్‌యుఐ ఆధ్వర్యంలో ఎస్కేయూ, జెఎన్‌టియు, సెక్రెటరీ యూనివర్సిటీలలో యంగ్ ఇండియా పేరుతో ఐక్య విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఛలో డిల్లీ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎఐఎస్‌ఎ నేషనల్ కౌన్సిల్, అబ్దుల్ ఆలం, ఎన్‌ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు ఓబులేస్ మాట్లా డుతూ.. దేశంలో మోడీ ప్రభుత్వం పది సంవత్సరాలు పాలన పూర్తి అవుతు న్నప్పటికీ విద్య, యువత అదే మోడీ ప్రభుత్వం గావిలి వదిలేసిసందన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్‌ఎ జిల్లా సహాయ కార్యదర్శి రవికుమార్, జిల్లా నాయకులు షామీర్, మహబూబ్ అలీ, రాజు, వవినయ్,కార్తిక్, మొహ్మద్,భరత్, యూనివర్సిటి నాయకులు రోహిత్ శర్మ, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టంపై అవగాహన

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

అనంతపురంలోని శ్రీ సాయిబాబా జాతీయ డిగ్రీ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ నగరూరు రసూల్ అధ్యక్షతన విద్యార్థులకు సమాచార హక్కు చట్టం-2005పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రామనికి జిల్లా సమాచార హక్కు పరిరక్షణ సంఘం జిల్లా అధ్యక్షులు ఎ.వన్నూరప్ప ముఖ్య వక్తగా విచ్చేసి మాట్లాడారు. ప్రభుత్వ నిధులతో నిర్వహించబడే అన్ని వ్యవస్థలను అక్రమాలు జరిగి ఉంటేఉ వాటికి సంబం ధించిన అంశాలపై ప్రతి పౌరుడు సమాచారాన్ని కోరవచ్చన్నారు. 30 రోజు లలో సమాచారం అందివ్వాలి, లేని యెడల ఆ వ్యవస్థ నిర్వహకులు శిక్షకు గురి అవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డా.మధుసూధన్ వి ఫిరోజా, డాక్టర్ఎన్.ఓబిరెడ్డి, విద్యార్థిని విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



జిల్లా సమాచార హక్కు పరిరక్షణ సంఘం జిల్లా అధ్యక్షులు ఎ.వన్నూరప్ప

## వివాహ వేడుకకు హాజరైన బండారు శ్రావణిశ్రీ



నూతన వధువరులను ఆశీర్వదిస్తున్న బండారు శ్రావణిశ్రీ



పార్టీ కార్యకర్తలతో మాట్లాడుతున్న బండారు శ్రావణిశ్రీ

శింగనమల, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

నియోజకవర్గ కేంద్రంలోని శింగనమల నియోజకవర్గ కేంద్రంలో శిల్పారామం దేవాలయంలో గురువారం జరిగిన కాంతాగారి గోపాల్ కుమారుడు హరిప్రసాద్ వివాహ వేడుకల్లో టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండారు శ్రావణజశ్రీ పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించారు. ఆమె వెంట టిడిపి నేతలు మండల కన్వీనర్ గుత్తా ఆదినారాయణ, మాజీ మండల కన్వీనర్ చితంబర దొర, పెరవలి చిదానందనాయుడు, సి.వెంక టేష్, కృష్ణారెడ్డి, బోయ సత్యనారాయణ, సూ ర్యనారాయణ, మట్లగొంది సురేంద్ర, శంకర, జడేజా, హోటల్ శంకర్, రహం తుల్లా బెస్త చిన్న ఆంజినేయులు రామాంజినేయులు, పుల్లయ్య, గుర్రం లక్ష్మినారాయణ, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## ఫిజియోథెరఫీ పోస్టులకు దరఖాస్తు ఆహ్వానం

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా సమగ్ర శిక్ష సహిత విద్య విభాగంలో రెండు ఫిజియోథెరఫీ పోస్టులను తాత్కాలిక పద్దతిలో భర్తీ చేస్తున్నామని సమగ్ర శిక్ష ఏపిసి వరప్రసాదరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున అర్హత గల (బ్యాచిలర్ ఆఫ్ ఫిజియో థెరపిస్ట్) అభ్యర్థులు సంబంధిత వెబ్‌సైట్ నుంచి దరఖాస్తును డౌన్‌లోడ్ చేసుకొని పూరించిన దరఖాస్తులను ఈ నెల 27వ తేదిలోగా సమగ్ర శిక్ష జిల్లా కార్యాలయంలో అందజేయమన్నారు.

## ఎన్‌ఎస్‌ఎస్ స్పెషల్ క్యాంప్

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

.ప్రభుత్వ కళాశాల యూనిట్-5, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బాలాజీ నాయక్ ఆధ్వర్యంలో ఎన్‌ఎస్‌ఎస్ స్పెషల్ క్యాంపును ఎన్‌ఆర్ కాలనీ అనంతపురం రూరల్‌లో ఈ నెల 16 నుంచి 22 వరకు నిర్వహించారు. ఈ ఏడు రోజుల క్యాంపులో ఎన్‌ఎస్‌ఎస్ వాలెంటీర్లు క్లీన్ అండ్‌గ్రీన్ పండ్ల మొక్కల పెంపకం, రక్త పరీక్షలు, సోషియో ఎకనామిక్ సర్వే, స్వయం ఉపాధిపై కాలనీలోని వారికి అవగాహన కార్యక్రమం తదితరాలను నిర్వహించారు. ఎన్‌ఎస్‌ఎస్ స్పెషల్ చివరి రోజు స్కూల్ హెచ్‌ఎం మనోహర్, ప్రోగ్రామ్ ఆఫీసర్ బాలాజీ నాయక్‌లు మాట్లాడతూ.. ఎన్‌ఎస్‌ఎస్ వాలెంటీర్లు సమా జానికి సైనికుల వంటి వారని, సమాజంలోని రుగ్మతలను తొలగించడానికి మీరు ముందుకు రావాలని, మీ పరిధిలోని వాటికి స్పందించి, సహాయం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జయలక్ష్మి, సోమశేఖర్, అహ్మద్ చలపతి, దేవేంద్ర తదితర అధ్యాపకులు, ఎన్‌ఎస్‌ఎస్ వాలెంటీర్లు పాల్గొన్నారు.

## ఎస్సై ఎన్‌వి రమణకు నివాళులు అర్పించిన జిల్లా ఎస్పీ

### - ప్రభుత్వ లాంఛనాలతో కన్నీటి వీడ్కోలు మధ్య ఎస్సై అంత్యక్రియలు

### - ధైర్యంగా ఉండాలని ఎస్సై కుటుంబ సభ్యులకు భరోసా కల్పించిన ఎస్పీ

అనంతపురం, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త ప్రతినిధి

.తెలంగాణ రాష్ట్రంలో రోడ్డుప్రమాదంలో మృతి చెందిన నంద్యాల జిల్లా ఎస్సై, అనంతపురం వాసి నంబూరి వెంకటరమణ అంత్యక్రియలు కన్నీటి వీడ్కోలు మధ్య గురువారం ముగిశాయి. జిల్లా ఎస్పీ కెకెఎన్ అన్బురాజన్, ఎస్సై ఎన్‌వి రమణ మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. మృతుడి భార్య శ్రీవాణి, కూతురు అనూషలను పరామర్శించి ధైర్యంగా ఉండాలని ఎస్పీ భరోసా కల్పించారు. తెలంగాణ రాష్ట్రం భూత్పూర్ వద్ద బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎస్సై ఎన్‌వి రమణ, అల్లుడు పవన్ సాయి, డ్రైవర్ చంద్రశేఖర్‌లు చనిపోయారు. వీరిలో ఎస్సై మృతదేహాన్ని స్థానిక రామచంద్రనగర్‌లో ఉన్న ఆయన స్వగృహానికి గురువారం తీసుకొ చ్చారు. 1989 సంవత్సరంలో ఇతను జిల్లా పోలీసు శాఖలో కానిస్టేబుల్‌గా చేరారు. జిల్లాలో వివిధ పోలీస్‌స్టేషన్‌లో ఆ తర్వాత రాచర్ల ఎస్‌హెచ్‌ఓగా పని చేస్తున్నారు. సౌమ్యుడు, వివాద రహితుడు. పోలీస్‌స్టేషన్లలో ఆ తర్వాత రాచర్ల ఎస్‌హెచ్‌ఓగా పని చేస్తున్నారు. సౌమ్యుడు, వివాద రహితుడు, అనంతపురంలోని తన స్వగృహంకు తీసుకొచ్చిన ఎస్సై మృతదేహాన్ని ఎస్పీ సందర్శించారు. మృత దేహంపై పూలగుచ్ఛం ఉంచి నివాళులు అర్పించారు. అనంతరం మృతదేహాన్ని గార్లదిన్నె మండలం మర్తాడు సమీపంలోని సొంత తోటకు తీసుకెళ్లి అంత్యక్రియలు నిర్వహించారు. పిటిసి అదనపు ఎస్పీ జె.మల్లికార్జున శర్మ, అనంతపురం డిఎస్పీ జి.వీరరాఘవరెడ్డి, పలువురు సిఐలు, ఎస్సైలు, బ్యాచిమేట్లు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహాక్ క మిటీ సభ్యులు, జిల్లా పోలీసు కార్యాలయం సిబ్బంది, బంధువులు తదితరులు పాల్గొన్నారు.



నివాళులు అర్పిస్తున్న ఎస్పీ కెకెఎన్ అన్బురాజన్

## వికలాంగురాలైన మహిళపై అత్యాచారానికి పాల్పడిన వ్యక్తికి 5 సంవత్సరాల జైలు శిక్ష

### - రూ.5వేల జరిమానా.. రూ.1లక్ష బాధితురాలికి పరిహారం చెల్లించాలని తీర్పు - రాష్ట్ర డిజిపి ఉత్తర్వుల మేరకు నింధితునికి సకాలంలో శిక్షపడేలా జిల్లా ఎస్పీ పర్యవేక్షణలో కృషిచేసిన పోలీసులు - దర్యాప్తు అధికారి, ఏపి, కోర్టు ఏఎస్సైలను అభినందించిన జిల్లా ఎస్పీ కెకె అన్బురాజన్

అనంతపురం, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త ప్రతినిధి

వికలాంగురాలైన ఓ మహిళపై అత్యాచారానికి పాల్పడిన వ్యక్తి 5 సంవత్సరాల జైలు శిక్ష రూ.5వేల జరిమానా, రూ.లక్ష బాధితురాలికి పరిహారం చెల్లించాలని అనంతపురం నాల్గవ ఏడిజె జడ్జి కోర్టు తీర్పు వెలువరించింది. వివరాలు.. కూడేరు మండలం గొట్కూరు గ్రామానికి చెందిన హనుమంతు (55) ఓ వికలాంగురాలైన మహిళపై 2019 డిసెంబర్ 29న అత్యాచారం చేశాడు. ఈ మేరకు ఫిర్యాదు అందడంతో అప్పటి ఎస్సై యువరాజ్ కేసు సిఆర్ నెంబర్ 172/2019 అండర్ సెక్షన్ 376 ఐపిసి సెక్షన్ కింద కేసు నమోదు చేశారు. సిఐ కృష్ణారెడ్డి సమగ్రంగా దర్యాప్తు చేపట్టి కోర్టుకు నివేదిక సమర్పించారు. అన్ని కోణాల్లో విచారించిన అనం తపురం 4వ ఏడిజె జడ్జి కోర్టు జడ్జి శోభారాణి హనుమంతుకు 5 సంవ త్సరాల జైలు శిక్ష, రూ.5వేల జరిమానా, రూ.లక్ష బాధితురాలికి పరిహారం చెల్లించాలని తీర్పు వెలువరించారు. దర్యాప్తు అధికారి కృష్ణారెడ్డి, యువ రాజులను, ఏపిపి సుజన, కోర్టు ఏఎస్సై ఓబుళపతిలను జిల్లా ఎస్పీ కెకె అన్బురాజన్ అభినందించారు.

## ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి - నియోజకవర్గ ఎన్నికల అధికారి వెన్నెల శీను

శింగనమల, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

రానున్న సాధారణ ఎన్నికలనిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నియోజకవర్గ ఎన్నికల అధికారి వెన్నెల శీను తెలిపారు. గురువారం ఆయన మండల కేంద్రంలోని తహశీల్దారు కార్యాలయంలో అన్ని మండలాల తహశీల్దారు, అఖిల పక్ష పార్టీ నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శింగనమల నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటి వరకు 2,43,443 మంది ఓటర్లు ఉన్నారని 1500 ఓటర్లు ఉన్న చోట పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మొత్తం నియోజకవర్గ వ్యాప్తంగా 293 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని తెలిపారు. పోలింగ్ ప్రక్రియ సాఫీగా, సజావుగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఎన్నికల విధులకు వచ్చే అధికారులకు కావాల్సి న మౌలిక సదుపాలను కూడా అన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. 293 పోలింగ్ స్టేషన్లకు బిఎల్‌ఓలు ఉన్నారని, అందరూ ప్రభుత్వ శాశ్విత ఉద్యోగులని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో శింగనమల తహశీల్దారు సోబన్‌బాబు, గార్ల దిన్నె తహశీల్దారు లోకేశ్వరి, నార్పల లక్ష్మినారాయణ, వైకాపా నుంచి డాక్టర్ శివశంకర్‌రెడ్డి, తెలుగు దేశం పార్టీ నుంచి సి.వెం కటేష్, సిపిఐ పార్టీ నుంచి చిన్నప్ప యాదవ్, సిపిఎం పార్టీ నుంచి ఓ.నల్లప్ప తదితరులు హాజరయ్యారు.



మాట్లాడుతున్న ఎన్నికల అధికారి వెన్నెల శీను

## అనంతపురంలో ప్రభాకర్‌చౌదరికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు

### - తెలుగు మహిళా రాష్ట్ర కార్యదర్శి టి.స్వప్న

అనంతపురం అర్బన్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

అనంతపురం నగరంలో అనంతపురం అర్బన్ మాజీ ఎమ్మెల్యే వైకుంతం ప్రభాకర్‌చౌదరి ఆధ్వర్యంలో ఇంటింటికీ తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని ప్రజల నుంచి అనూహ్యా స్పందన వస్తోందని తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్వప్న తెలియజేశారు. గురువారం నగరంలోని 37వ డివిజన్ రాంనగర్‌లో ప్రభాకర్ చౌదరికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని ఈ సందర్భంగా తెలిపారు. ఈ సందర్భంగా ప్రభాకర్‌చౌదరి ఇంటికి తిరుగుతూ వైకాపా ప్రభుత్వం వైఫల్యాలను వివరిస్తూ కరపత్రాలను అందజేయడం జరిగిందన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే 6 గ్యారెంటీలను అ మలు చేస్తుందని హామీ ఇస్తూ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ ముందుకు సాగుతున్నా రన్నారు. ముస్లిం మైనార్టీలకు తెలుగుదేశం పార్టీతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. తిరిగి ప్రభాకర్ చౌదరి ఎమ్మెల్యేగా చేసుకుందామని తెలు గుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి ప్రజలు సిద్దంగా ఉ న్నారన్నారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా వైసీపీ ప్రభుత్వం ఘోరంగా ఓటమి చెందడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో టి.స్వప్నతోపాటు తెలుగు మహిళా నగర అధ్యక్షురాలు విజయశ్రీ రెడ్డి అధికార ప్రతినిధి సంగా తేజ శ్విని, మాజీ కార్పోరేటర్లు సరల, వసుందర కృష్ణవేణి, రమాదేవి, హసీనా తదితర తెలుగు మహిళ లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.







కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి

## అభివృద్ధి సంక్షేమం రెండు కళ్లుగా పాలన ఆలూరు సాంబశివారెడ్డి



వలంటీర్లను సన్మానిస్తున్న ఆలూరు సాంబశివారెడ్డి

బుక్కరాయసముద్రం ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

అభివృద్ధి,సంక్షేమం రెండు కళ్లుగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి, వైఎస్సార్సీపి నియోజకవర్గం సమన్వయకర్త ఎం.వీరాంజనేయులు అన్నారు.గురువారం బుక్క రాయసముద్రం మండల కేంద్రంలోని పెద్దమ్మ గుడిదగ్గర ఏర్పాటు చేసిన వైయస్ఆర్ ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిధతులుగా హాజర య్యారు. మండలంలో ఆసరా ద్వారా 9,42 కోట్ల రూపాయలు నేరుగా మహిళల ఖాతాల్లో జమచేశారు.ఇప్పటివరకు నాలుగువిడుతల్లో 1,044 సంఘూలకు దాదాపు రూ,37.67 కోట్లరూపాయలు వైయస్సార్ ఆసరా క్రింద లబ్ధిని చేకూర్చారు.ఈ సందర్భంగ వారు మాట్లడుతూ రాష్ట్రంలో సంక్షేమ పాలన జరుగుతూ ఉంటే చంద్రబా బునాయుడు,పవన్‌కళ్యాణ్ ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి పై ఆరో పనులు చేస్తూ ప్రజల ను మో సం చేస్తున్నారు.రానున్న ఎన్నికల్లో ప్రతి పక్షాలు గెలవడానికి సాధ్యం కాని హామీలు ఇస్తూ మోసం చేయ టానికి వస్తున్నారని వారి మాటలు నమ్మి మోస పోకండి. ఇం టిదగ్గరకి అందిస్తున్న సంక్షేమ పాలన మళ్లీ కావాలి అంటే జగనన్నకు ఓటువే యాలన్నారు.వలంటీర్లు సంక్షేమ సారథులు.. .ప్రభుత్వం అందిస్తు న్న సంక్షేమ పథకాలను లబ్దిదారు లకు చేరు వచే స్తున్న వలంటీర్లు సంక్షేమ సార థులని వారి సేవలు ఆమూల్య మైనవన్నారు.వలంటీర్లకు సేవార త్న,292 మంది వాలంటీర్లు సేవా మిత్ర పురస్కారాలతో సన్మాన కార ్యక్రమం నిర్వహించారు. అనంతరం మండల పరిదిలోని సెంట్రల్ యూనివర్సిటీ జంతులూరు గ్రామం దగ్గర రూ,2.8 కోట్లతో నిర్మించబో తున్న నూతన విద్యుత్ ఉపకేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వ విద్యాసల హాదారులు ఆలూరు సాంబశివారెడ్డి, సమన్వయకర్త వీరాంజ నేయులు భూమి పూజచేశారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ నీలం భాస్కర్,స ర్పంచు పార్వతి, జెసీఎస్ మండల కన్వీనర్ బయపరెడ్డి, వైస్ ఎంపీపీలు రామ్‌గోపాల్,సాకేలక్ష్మినారాయణ,వైసీపీ నాయకులు పూల నారాయణ స్వా మి, మండల కన్వీనరు నరేష్, చంద్రమో హన్,బుల్లే రాజ, చెదుళ్ళ సర్పంచు శ్రీనివాసురెడ్డి,వెలుగు సిబ్బంది,అదికారులు తదితిరులు పాల్గొన్నారు.


### కదిరి పురపాలక సంఘం

### వేలము ప్రకటన

ఆర్.ఓ.సి.నెం. 31/2018-A1,

తేది : /02/2024.
కదిరి పురపాలక సంఘం.

2024-2025 ఆర్థిక సంవత్సరమునకు గాను, శ్రీయుత జిల్లా కలుక్టరు శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి వారి, గెజిట్ ATR నెం.05/2024 మేరకు తేది: 01-04-2024 నుండి 31-03-2025 వరకు కదిరి పురపాలక సంఘమునకు సంబంధించిన దినసరి కూరగాయల మార్కెట్టు గుత్తకు ఇచ్చుటకు గాను,తేది : 04-03-2024న సోమవారము ఉదయము 11 : 00 గంటలకు, కమిషనర్ వారిచే గాని, వారి అనుమతి పొందిన ఇతర అధికారుల చేతగాని, కదిరి పురపాలక సంఘము నందు వేలము నిర్వహించబడును. బహిరంగ వేలము నందు పాల్గొను వారు దిగువ తెలిపిన విధముగా దరావత్తు, మరియు సాల్వేని సర్టిఫికేట్ ఆఫీసునకు సమర్పించవలెను. మరియు వేలము నందు పాల్గొను వారు పురపాలక సంఘమునకు ఎటువంటి బకాయిలు ఉండరాదు.

| వరుస నెం. | గుత్త వివరములు | సాల్వేని సర్టిఫికేట్ విలువ | అగ్రిమెంటు స్టాంపు పేపర్ విలువ | చెల్లించ వలసిన డిపాజిట్ మొత్తం రూ.లలో |
|---|---|---|---|---|
| 1 | దినసరి కూరగాయల మార్కెట్ | రూ. 10,00,000/- లక్షలు | రూ.500/- లు | రూ.25,00,000/- లక్షలు |

గమనిక:- అదనపు సమాచారము కొరకు కార్యాలయ పని వేళలలో రెవెన్యూ విభాగము నందు తెలుసుకొనవచ్చును.

కమిషనర్,కదిరి పురపాలక సంఘము.


## హలో మాదిగ - ఛలో గుత్తి కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



మాట్లాడుతున్న నాయకులు

నార్పల రూరల్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

ఎంఆర్‌పిఎస్ అధ్యక్షులు మందకృష్ణమాదిగ ఈ నెల 28వతేదీన గుత్తికి వస్తున్న నేపథ్యంలో హలో మాదిగ - ఛలో గుత్తి కార ్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి విహెచ్‌పిఎస్ అనుబంధ సంఘాల నాయకులు, వికలాంగుల హక్కుల కోసం ఛలో అమరావతి మార్చి9న విహెచ్‌పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఓ.పెద్దన్న జిల్లా వికలాంగులకు పిలుపునిచ్చారు. ఆయా కార ్యక్రమాలకు తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. వికలాంగులకు బ్యాక్లాగ్ పోస్టులు భర్తీ చేయాలని, ధరలకు అనుగుణంగా 3 వేల పెన్షన్‌ను 6 వేలకు పెంచాలని, వికలాంగులకు మోటర్‌రైజ్ వెహికల్ ప్రతి ఒక్కరికి ఇవ్వాలన్నారు. ఇళ్లు నిర్మించాలని వికలాంగుల కుటుంబాలకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని, ప్రతి జిల్లాలో వికలాంగుల రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేయాలన్నారు. వికలాంగుల సంక్షేమ బడ్జెట్ పెంచాలని తదితర డిమాండ్లను తక్షణమే ప్రభుత్వం నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో సామాట్ర్ కెబి మధుమాదిగ, హెచ్‌పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న, మహిళా అధ్యక్షురాలు స్వతంత్ర కుమారి, నాగమ్మ, పద్మావతి, రేకులకుంట వెంకటేష్, పుల్లప్ప, రేకులకుంట రామాంజి, శ్రీరాములు, నగేష్, కొండన్న, నారాయణ, గడ్డంనాగేపల్లి జయరామ్, సాంబా, తదితరులు పాల్గొన్నారు.


### CHANGE OF NAME

I, KALIPI CHANDBASHA ALIAS MAHABOOB (OLD NAME) S/O KALIPI MASTHAN SAHEB, H.NO. 26-4-2923, GULJAR PET, HINDUPUR, S.S DT CHANGING MY NAME FROM KALIPI CHANDBASHA ALIAS MAHABOOB (OLD NAME) TO **KALIPI MAHABOOB** (NEW NAME) HENCEFORTH I AM BEING CALLED AS **KALIPI MAHABOOB** (NEW NAME) FOR ALL PURPOSES.

(TH-ATP)

### CHANGE OF NAME

I, NOOR JAH(Old Name) W/o Late HAJMATHULLA, R/O D.No: 16-13-30/1, Tippukhan street, HINDUPUR, SRI SATHYASAI DIST., AP. I have changed my name from NOOR JAH (oldname) to **SHAIK NOORJAHAN** (new name) for all purpose

(TH-ATP)

### CHANGE OF NAME

I, MIRAPAKAYALA SHABEER (OLD NAME) S/O MIRAPAKAYALA KHALANDAR SAB, H.NO-2-406, BTR COLONY, PENUKONDA, S.S DT CHANGING MY NAME FROM MIRAPAKAYALA SHABBIR (OLD NAME) TO **MIRAPAKAYALA SHABBIR** (NEW NAME) HENCEFORTH I AM BEING CALLED AS **MIRAPAKAYALA SHABBIR** (NEW NAME) FOR ALL PURPOSES.

(TH-ATP)

### CHANGE OF NAME

I, ZAMEERA (OLD NAME) W/o NETTUR SANAULLA, H.NO. 26-4-1168/2, RTC COLONY, HINDUPUR, S.S DT CHANGING MY NAME FROM ZAMEERA (OLD NAME) TO **NETTUR ZAMEERA BANU** (NEW NAME) HENCEFORTH I AM BEING CALLED AS **NETTUR ZAMEERA BANU** (NEW NAME) FOR ALL PURPOSES.

(TH-ATP)

### CHANGE OF NAME

I, DESHMUKH PEERA BHAKTHAR VALI (OLD NAME) S/O DESHMUKH MAHABOOB PEERA, H.No. 5-10-292-1, HINDUPUR, S.S DT CHANGING MY NAME FROM DESHMUKH PEERA BHAKTHAR VALI (OLD NAME) TO **DESHMUKH VALI SAHEB** (NEW NAME) HENCEFORTH I AM BEING CALLED AS **DESHMUKH VALI SAHEB** (NEW NAME) FOR ALL PURPOSES.

### CHANGE OF NAME

I, PATAN SHABHIR KHAN(OLD NAME) S/O PATAN HYDERKHAN HABIB KHAN, H.NO. 1/68/1, BRAHMANAPALLE, PENUKONDA, S.S DT CHANGING MY NAME FROM PATAN SHABHIR KHAN (OLD NAME) TO **PATAN SHABBEER KHAN** (NEW NAME) HENCEFORTH I AM BEING CALLED AS **PATAN SHABBEER KHAN** (NEW NAME) FOR ALL PURPOSES.

